# గొలుసు దుకాణం నిర్వహికుడి అరెస్టు



భీమవరం,మేజర్‌న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా మద్య నిషేధ, ఆబ్కారీ అధికారి ఆర్.ఎస్. కుమరేశ్వరణ్ ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఆర్.వి. ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో భీమవరం ఈఎస్‌టిఎఫ్ వారు మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామంలో జరిపినదాడులలో కౌరు రామా రావు అనే గొలుసు దుకాణం నిర్వాహకుడిని అరెస్టు చేశారు. అతని వద్దనుండి 8మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆవ్యక్తిపై నరసాపురం ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు దర్యాప్తులో ఉంది. ఈదాడులలో సబ్ ఇన్స్పెక్టర్ ఎల్.రమాదేవి, సిబ్బంది శ్రీనివాసరావు, సురేష్‌రాజు, వై.సీ. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
18వ వసంతం
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం, 14 డిసెంబర్ 2024 8 పేజీలు


# మాదిగల ఆర్థికాభివృద్ధికి రూ.340 కోట్లు

- ఎస్.సి వర్గీకరణకు సహకరించింది తెలుగుదేశమే
- మంత్రి పార్థసారథి - మంద కృష్ణ మాదిగ, ఎమ్మెల్యే కొలికపూడి







నూజివీడు,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో మాదిగ సోదరుల ఆర్థికాభివృద్ధికి రూ.340 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం నూజివీడులో నూజివీడు నియోజకవర్గ మాదిగల ఐక్యకార్యాచరణ సమితి సామాజిక వర్గ సోదరుల ఆత్మీయ కలయిక కార్యక్రమంలో రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి మఖ్యఅతిథి గా పాల్గొన్నారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అన్ని సామాజికవర్గాల ఆర్థికాభివృద్దే దేశాభివృద్ధి పేర్కొన్నారు. సమ సమాజంలో అన్ని వర్గాలవారు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆలా జరిగినప్పుడే సమాజం ఎంతో మెరుగుపడుతుందని దేశం ఆర్థికఅభివృద్ధి సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల వారు దళితులు తల ఎత్తుకొని బ్రతికేలా చేసే బాధ్యత నాది అని ఆయన స్పష్టం చేశారు. దళితులను అన్ని విధాలుగా ఆదుకొని ఒక పారిశ్రామిక వేత్తగా వ్యాపార వేత్తగా ఎదగడానికి బ్యాంకుల నుండి ఋణ సహాయం అందించడంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సమాజంలో అన్ని రకాల సామాజిక వర్గాల వారు ఒకరినొకరు సహాయం చేసుకొంటూ సోదర భావంతో కలిసి మెలిసి ఉంటే ఆరోగ్యకరమైన సమ సమాజాన్ని స్థాపించవచ్చున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి పూర్వం నుండి అన్ని రకాలుగా అండ దండలు అందించి పార్టీకి ఒక సైన్యంలా. నిలబడింది మాదిగ సోదరులని తెలియజేసారు సమాజంలో సామాజిక వర్గం పరంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనిచ్చి వారియొక్క ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. తద్వారా సోదర భావం ఏర్పడి ధైర్యముగా గౌరవంగా జీవించొచ్చున్నారు సామాజికంగా ఆర్థిగంగా ఎదగాలంటే ప్రతీ ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని రాజకీయంగా ఎదగాలని అప్పుడే సమాజలో ఆర్థికాభివృద్ధి సాదించితద్వారా మెరుగైన జీవితం కొనసాగించవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడిశ్రీనివాసరావు, మాజీ శాసన సభ్యులు ఉండవల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి
# చక్కటి వేదిక రెవిన్యూ సదస్సులు

- తొలి రోజు 1,658 అర్జీలు స్వీకరణ : జిల్లా కలెక్టర్ నాగరాణి



భీమవరం,మేజర్‌న్యూస్ : రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవిన్యూ సదస్సులని జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమైన రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ప్రజలుసద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోనేటి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 06 నుంచి ప్రారంభమైన పశ్చిమగోదావరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలతో ఉన్నందున వారం రోజులు ఆలస్యంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెల 13 నుంచి జనవరి 08, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేసి రెవెన్యూ సదస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని 318 రెవెన్యూ గ్రామాల్లో తొలిరోజు 24గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా 1,658 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు

- తరువాయి 2లో..

# రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం






- వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి
- భీమవరంలో భారీ ర్యాలీ

భీమవరం/నరసాపురం,మేజర్‌న్యూస్: రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని, గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పక్షపాతిగావారికి ఏకష్టం వచ్చినా ఆదుకున్నామని వైయస్సార్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం భీమవరంలో రైతులతో కలిసి భారీర్యాలీ నిర్వహించారు. విస్సా కోడేరు వంతెన దగ్గర నుండి జిల్లా కలెక్టర్‌కార్యాలయంవరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరంరైతుల సమస్యలపైజిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లాలోని న లు మూలాన నుండి వచ్చిన రైతులను ఉద్దేశించి ప్రసాద్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరునెలల్లోనే

- తరువాయి 2లో..

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన





- నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీకు సమాచారం అందించాలి
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించేలా చైతన్య పరచాలి..
- స్టూడెంట్ అంబాసిడర్ పబ్లిక్ సేఫ్టీ ట్రైనింగ్ వర్క్ షాప్‌లో జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్

ఏలూరు,మేజర్‌న్యూస్ : పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి మోసాలకు ప్రజలు గురికాకుండా సమాజాన్నిజాగృతం చేసే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పోలీసు ,గ్రామదీప్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న

- తరువాయి 2లో..

# ఘనంగా అభినయ నృత్యభారతి అవార్డుల కార్యక్రమం





ఏలూరు,మేజర్ న్యూస్ : 29వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కూచిపూడి , జానపద, బృంద నృత్య పోటీలు, నృత్య కౌముది అవార్డులు, నృత్య తపస్వి అవార్డుల కార్యక్రమం ఏలూరు కర్ణ భక్తుల సేవా సంక్షేమ సంఘం వారి శ్రీ శలా నాగ కోటేశ్వరరావు కల్యాణ మండపం నందు అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఉదయం పోటీలను కళారత్న నంది అవార్డు గ్రహీత కె.వి.సత్యనారాయణ, గోశాలల రాష్ట్ర సెక్రటరీ మునగాల మురళి కృష్ణ, విజయ లక్ష్మి దంపతులు ప్రారంభించారు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి అంబికా కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆత్మీయ అతిధులుగా ఆలపాటి నాగేశ్వరరావు,కానాల శ్రీనివాస్,ఎల్. వెంకటేశ్వరరావు, డా.జి.ఎస్.ప్రసాద్, డా.శానం విజయ మోహన్, సకల కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దువ్వి రామారావు పాల్గొన్నారు.

సంస్థ కార్యదర్శి నాట్యాచార్య లయన్ దువ్వి హేమసుందర్ కార్యక్రమాలు పర్యవేక్షించారు. సబ్ జూనియర్ కూచిపూడి, జానపదం విభాగంలో విజేతలకు బహుమతులు అందించారు.

# రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి





### – ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీ

ఏలూరు, మేజర్ న్యూస్:రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు విమర్శించారు. ఏలూరు నగరంలోశుక్రవారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో రైతులపట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఫైర్ స్టేషన్ సెంటర్ లో వైయస్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆచట్నుండి కలెక్టరేట్వరకుర్యాలీనిర్వహించారు. ఈసందర్భంగాపార్లమెంట నియోజక వర్గం ఇంచార్జ్ కారుమూరి సునీల్కుమార్,దూలం నాగేశ్వరావు మాట్లాడుతూ వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారన్నారు. వరి పంట కళ్ళల్లో ఉన్న తేమశాతం ఒక విధంగా ఉంటే రైస్ మిల్లర్ల దగ్గరకు వెళ్లేసరికి తేమశాతం మారిపోయింది. అంటూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆరు నెలల కాలంలో ఎటువంటి అభివృద్ధి లేక రాష్ట్రం దివాలాతీసే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ర్యాలీలో జిల్లాకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు మామిళ్ళపల్లి జయప్రకాష్, కంభం విజయరాజు, మేక ప్రతాప్ వెంకట అప్పారావు,తెల్లం బాలరాజు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్ధులకు అవగాహన

మొదటిపేజి తరువాయి

స్టూడెంట్ అంబాసిడర్ పబ్లిక్ సేఫ్టీ ట్రెనింగ్ వర్క్ షాప్ ను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. సాంకేతికతను ఆసరాగా తీసుకొని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటువంటి వాటిపై %ఎ్ఎవటిఎ్తీఅవి.ప్రశీజ.అఅ%లో తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. మహిళలు చిన్నపిల్లలపై నేరాలకు విశృంకత పాశవికమైన ఆలోచన విధానాల వల్ల ఇటువంటివి చోటుచేసుకుంటున్నాయని వీటిని అరికట్టడం చట్టాల ద్వారానే కాక మనుషుల మనస్సుల్లో మార్పురావాలన్నారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని, అదే విధంగా బాల్య వివాహాలను చేసే వారిపై, ప్రోత్సహించేవారిపై కూడా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆకతాయలు వేదిస్తే వెంటనే అదుపుచేసేందుకు, మహిళలు, విద్యార్థినులకు రక్షణ కల్పించేందుకు అభయ మహిళా రక్షక దళాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు ఖచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామదీప్ సంస్థ నిర్వాహకురాలు డా.మనోహరి,భూమిక సంస్థ లీగల్ అడ్వయిజరు జి.అనుపమ, తెలుగు రాష్ట్రాల సోషల్ సర్వీస్ ప్రతినిధి కె. శాంతారామ్, ఎస్ ఇ ఆర్ పి ప్రతినిధి సి.ఎ.ప్రసాద్, ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, సైబర్ సెల్ ఎస్ఐ మధువెంకటరాజా,మహిళా పోలీసుస్టేషన్ ఎస్ఐ వి.కాంతిప్రియ,స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, పలువురు పోలీస్ అధికారులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ,జిల్లా అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్ర రావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన కానిస్టేబుల్ దంపతులకు ఎస్పీ బాసట

ఏలూరు,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదానికి గురైన కానిస్టేబుల్ ఆయన భార్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రావణ్ కుమార్ సకాలంలో స్పందించి వారికి అత్యవ సర వైద్య చికిత్స అందిస్తున్నారు. సంబంధిత వివరాల్లోకి వెళితే ఏలూరు నగరంలోని ఏలూరు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాల యంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్న ప్రదీప్ కిరణ్ అతని సతీ మణి కిరణ్మయి ఓ ప్రైవేట్ ఫంక్షన్కు హాజరై తిరిగి వస్తూ శ్రీ◌ు్రు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.

సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రదీప్ కుటుంబ సభ్యులతో ఫోన్లో సంభాషించారు అనంతరం జిల్లా ఎస్పీ ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ కానిస్టేబుల్ ప్రదీప్ కు అతని సతీమణికి మెరుగైన వైద్య సేవలు, అత్యవసర వైద్య సేవలు అందించేందుకు స్వయంగా ఆయనే వారిని ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రమాదం జరిగిన క్షణంలోనే జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ స్పందిం చిన తీర్పు పోలీస్ సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవిన్యూ సదస్సులు

మొదటిపేజి తరువాయి

రెవెన్యూ సదస్సులు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నూటికి 50శాతం అర్జీలు భూ వివాదాలు, రెవెన్యూ అంశాలకు సంబంధించిన దరఖాస్తులే ఉంటున్నాయన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ప్రతి గ్రామంలోనూ ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు.

రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవిన్యూ సదస్సులు నిలుస్తాయని, రెవెన్యూ, రీ సర్వే విషయాలకు సంబంధించిన సమస్యలు మాత్రమే ఈ సదస్సుల్లో చర్చించి, పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. తమ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

## రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

అన్ని వర్గాల ప్రజలనుమోసం చేసిందన్నారు. ఒకపక్క రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ ప్రభుత్వ తీరుపై మండిపడుతు న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ప్రయోజనాల కోసం వైసీపీ ప్రభుత్వంలో 13వేల రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతుల అవసరాలు తీర్చామన్నారు. ఇన్పుట్ సబ్సిడీ,క్రాఫ్డామేజ్ తదితర రైతులు అవసరమైన నిధులను సకాలంలో మంజూరు చేసి ఆదుకున్న ఘనత గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పెడచెవిన పెట్టిందని విమర్శించారు. రైతులను మోసం చేయటమే కాకుండా నిత్యవసర సరుకులు సామాన్యుడు కొనలేని స్థితికి చేరాయి అన్నారు.

మరో పక్కన విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నెత్తిన భారాల మోపుతున్నారు అన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేద్దామని ప్రసాదరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు కొట్టు సత్యనారాయణ,ఉండి నియోజికవర్గ ఇంచార్జ్ పి.వి.ఎల్. నరసింహరాజు పాలకొల్లు నియోజికవర్గ ఇంచార్జ్ గుడాల గోపి, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల ఎమ్మెల్సీలు కౌరు శ్రీనివాస్,వంకా రవీంద్ర, నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, చెల్లెం ఆనంద ప్రకాష్,వైసిపి రాష్ట్ర సంచార జాతుల సెల్ అధ్యక్షులు పెంద్ర వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి జీవితకాల శిక్ష

**– జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా ప్రాధాన్యతఅంశాలు కలిగినటు వంటి కేసులను విచారణ కొరకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోర్టు మోనిటరింగ్ సెల్ సభ్యులు కోర్టు వారికి సహాయ సహకారాలు అందించడం వలన బాధితులకు న్యాయం ముద్దాయిలకు శిక్షలు న్యాయస్థానాలలో విధించడం జరుగుతుందన్నారు. శుక్రవారం జిల్లా పోక్సో కోర్టు న్యాయ మూర్తి ఎస్.ఉమా సునంద దెందులూరు పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 321/2022 అండర్ సెక్షన్ 376 (ఎబి) ఐపీసీ యాక్ట్ సెక్షన్ 5 (ఎం),సెక్షన్ 6 ఆఫ్ పోక్సో యాక్ట్ కేసులో ముద్దాయి నున్న ఆంథోనీ రాజ్ 51 సంవత్సరములు ఎస్సీ మాల పెదమాలపల్లి దెందులూరు మండలం అనే వ్యక్తిపై నేరం రుజువైన దానిపై ముద్దాయికి జీవితకాల శిక్షను, రూ.5 వేలు జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో 6 నెలలు జైలు శిక్షను విధించారు. ఈ కేసులో బాదితురాలకు 3లక్షల నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశాలు ఇచ్చరు.

– నేర సమాచారం –ఈ కేసులో బాదిత బాలిక నాయనమ్మ ఇంట్లో ఉంటున్నట్లు తల్లి అనారోగ్యంతో మరణించినట్లు తండ్రి వ్యసనానికి బానిసై పిల్లను చూడకుండా ఉన్నట్లు, 2022 అక్టోబర్ 8వ తేదీ మధ్యాహ్నం 12:30 సమయంలో బాధ్యత బాలిక ఇంటి ప్రక్కనే ఉన్నటు వంటి ముద్దాయి చిల్లర కొట్టు వద్ద కురికురె ప్యాకెట్ కొనుక్కోవడానికి వెళ్లిన సమయంలో ముద్దాయి అయినా అంతోని రాజు బాలికను బలవంతంగా యింటిలోకి తీసుకొని వెళ్లి బలవంతానికి పాల్పడినట్లు ఫ్యిరాదు అందింది.బాధిత బాలిక నానమ్మ బాలిక ఎంతసేపటికి రాకపోయేసరికి చుట్టుప్రక్కల వెతుకుచుండగా ముద్దాయి షాప్ వద్దకు వెళ్ళగా, ముద్దాయి ఇంట్లో బాధిత బాలిక ఉండడం గమనించి దానిపై బాదిత బాలిక నానమ్మ అడుగగా బాలిక ముద్దాయి తనపై అత్యాచారం పాల్పడిన విషయాన్ని తెలిపింది. వెంటనే దెందులూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఐ వీర్రాజు కేసు నమోదు చేసినట్లు అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె.వి సత్యనారాయణ కేసులో ముద్దాయిని అరెస్టు చేసి కేసులో దర్యాప్తు పూర్తి చేసిన తర్వాత కోర్టులో ఛార్జ్ షీట్‌ను ఫైలు చేశారు.ఈ కేసులో వాదోప వాదాలను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బ్రహ్మయ్య ,డి.వి రామాంజనేయులు కోర్టు వారి ఎదుట సాక్షులను ప్రవేశపెట్టి సాక్ష్యం కోర్టు వారి ఎదుట ఇచ్చిన నేపథ్యంలో ముద్దాయికి న్యాయమూర్తులు వారు శిక్ష ను విధించారు. ఈ కేసులో అప్పటి ఎస్సై కే స్వామి,ఇప్పటి ఎస్ఐ శివాజీ కోర్ట్ కానిస్టేబుల్ శ్రీకాంత్,దిలీప్,కోర్టు మోనిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు కోర్టు మోనిటరింగ్ సెల్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు మహిళా హెడ్ కానిస్టేబుల్ రమణ కానిస్టేబుల్ రవికుమార్, ఏఎస్ఐ సిసిలీ ఏఎస్ఐ రుక్మధన్ రావు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష పడుటలో సహకరించిన దానిపై జిల్లా ఎస్పీ అభినందించచారు.

# పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం



**పోలవరం,మేజర్ న్యూస్ :** సీఎం పర్యటనకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు కొరకు శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ఈ నెల 16వ తేదీన సీఎం చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆ ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాల న్నారు. డ్యాం లీకెజ్,కాపర్ డ్యాములను పరిశీలించి,అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, బారికేడింగ్, తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాల ని,హెలీఫ్యాడ్ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి ,కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ ,మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని,బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, వైస్ ప్రెసిడెంట్ తెలగంశెట్టి రాము,జనసేన నాయకులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు

ఇరగవరం మేజర్ న్యూస్ : నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఈనెల 14 తేదీన జరగనున్నట్లు తాహిసీల్దార్ చెప్పారు. రేలంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, ఇరగవరం ఉన్నత పాఠశాల నందు, పేకేరు మండల పరిషత్ ప్రాథమికొన్నాత పాఠశాల నందు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. రైతులందరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

## పేకేరు, కొత్తపాడులో రెవిన్యూ సదస్సులు



**ఇరగవరం మేజర్ న్యూస్ :** పేకేరు, కొత్తపాడు గ్రామాలలో గ్రామ రెవిన్యూ సదస్సు నిర్వహించినట్లు తాహిసీల్దార్ కె.సుందర్రాజు చెప్పారు. ఈసదస్సులో భూ సంబంధిత సమస్యలు పరిష్కరిస్తా మని తెలిపారు. సరిహద్దు తగాదాలు, అడంగళ్ళు, ఆన్ లైన్ డాక్యుమెంట్లు పరిష్కరిస్తామని చెప్పారు.

## 15న ఏలూరులో ఎస్టీ ఎంప్లాయిస్ డైరీ ఆవిష్కరణ

**మేజర్ న్యూస్ :** ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా 2025 డైరీలను ఈ నెల15 వ తేదీ ఆదివారం ఏలూరు గిరిజన భవన్‌లో ఆవిష్కరిస్తున్నామని సంఘం నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరవుతున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. భారత రాజ్యాంగ ద్విభాషా సంకలన పుస్తకాల ఆవిష్కరణ, ప్రజా ప్రతినిధులకు సన్మానము, పేద మహిళలకు నూతన వస్త్రాల బహూకరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి సంఘ ఉభయ రాష్ట్రాల ,జిల్లా, నియోజక వర్గాల నాయకులు హాజరవు తారన్నారు. సమావేశం ఉదయం 8:30 కు అల్పాహారంతో ప్రారంభమై మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం ఐదు గంటల వరకు సభ నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

# డెంగ్యూ జ్వరంతో విద్యార్థి మృతి

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థి డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి దూసరి విష్ణు (12) డెంగ్యూ జ్వరం తో ఈనెల 11వ తేదీ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చల్లవారిగూడెం గ్రామానికి చెందిన దూసరి శ్రీను కుమారుడు విష్ణు సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ ఏడవ తరగతి చదువుతున్నాడు. అతనికి తరచూ జ్వరం వస్తూ ఉండడంతో గత నెల 25వ తేదీన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకున్న విష్ణు ని వసతి గృహం వార్డెన్ తన తండ్రి శ్రీనుతో ఇంటికి పంపించినట్లు తెలిపారు.

తండ్రితో ఇంటికి వెళ్ళిన తర్వాత నుండి జ్వరం ఎక్కువ అవ్వడం తో జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడనుండి రాజమండ్రిలోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా డెంగ్యూ లక్షణాలు అధికమై చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డెంగ్యూ లక్షణాలతో విద్యార్థి మృతి చెందిన విషయాన్ని వసతి గృహం సిబ్బంది గోప్యంగా ఉంచడం వసతి గృహంలో ఎటువంటి పారిశుధ్య పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడంపై పలువురు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై వసతి గృహం వార్డిన్ ప్రభాకర్ రెడ్డిని వివరణ కోరగా విద్యార్థికి జ్వరం రావడంతో తన తండ్రితో ఇంటికి పంపించామని ఇంటికి వెళ్లిన తర్వాత వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తన దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు.

# హైందవ శంఖారావం రథాలను ప్రారంభించిన వి హెచ్ పి రాష్ట్ర కార్యదర్శి



**ఏలూరు,మేజర్ న్యూస్:** హిందూ దేవాలయాల స్వయంప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న గన్నవరంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ కోరారు. శుక్రవారం ఏలూరులోని వేణుగోపాల స్వామి గుడి వద్ద హైందవ శంఖారావం సభ గురించి ప్రజల్లో చైతన్యం కోసం జిల్లావ్యాప్తంగా ప్రచారానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఏర్పాటు చేసిన రెండు హైందవ శంఖారావం ప్రచార రథాలను తనికెళ్ళ సత్య రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 లక్షల కుటుంబాలను నేరుగా కలవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, అన్ని గ్రామ పంచాయతీలకు, గ్రామాలకు విహెచ్‌పి కార్యకర్తలు ప్రత్యక్షంగా వెళ్ళి హైందవ శంఖారావం గురించి ప్రచారం చేయటం అలాగే ఆన్‌లైన్‌లో కోటి మంది మద్దతు స్వీకరించడం జరుగుతుందన్నారు. దేవాలయ వ్యవస్థ ప్రక్షాళనే ప్రధాన లక్ష్యంగా జాతీయ ఉద్యమంలో భాగంగా హిందూ సమాజం ఆకాంక్షలను వ్యక్తపరిచేందుకు దేశంలో మొదటి కార్యక్రమంగా 2025 జనవరి 5న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో 'హైందవ శంఖారావం' ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కస్తూరి సూర్యప్రకాష్,, హైందవ శంఖారావం జిల్లా కో కన్వీనర్ మేడిశెట్టి పాములు, జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్, బిజెపి ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ గాది రాంబాబు, పలువురు విహెచ్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి జిల్లా రోడ్లకు మహర్దశ






- గుంతలు లేని రోడ్ల కార్యక్రమంలో 174 పనులు మంజూరు
- రూ.97.90 కోట్లతో ఆర్ అండ్ బి - 682 కిలో మీటర్ల మరమ్మత్తులు
- జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణతో పనులు వేగవంతం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలోని రోడ్లకు మహర్దశ పట్టింది. జిల్లాలో రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా 174 పనుల కింద రూ.97.90 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులతో జిల్లాలోని 682 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో ఏర్పడిన గుంతలను పూడ్చివేసే దిశగా రోడ్లు భవనాల శాఖ పనులు చేపట్టి సంక్రాంతి నాటికి ఆ రోడ్లలో మరమ్మత్తులు పూర్తిచేయాల్సి వుంది. రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా పనులు పూర్తిచేసేందుకు ఎస్.ఇ. నుంచి మొదలుకొని ఏ.ఇ. వరకు ఆ శాఖ అధికారులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుంతలు లేని రోడ్ల కార్యక్రమం కింద తొలివిడతలో జి.ఓ.ఆర్.టి. నెం.53 కింద 51 పనులను రూ.22.24 కోట్లతో మంజూరు చేసింది. ఈ పనుల ద్వారా 158.27 కిలోమీటర్ల రోడ్లను మరమ్మత్తులు చేసి పునరుద్దరించేందుకు లక్ష్యంగా నిర్దేశించారు. తొలివిడత పనుల్లో ఇప్పటికే 51 పనులకు టెండర్లు ఖరారు చేసిన ఆ శాఖ అధికారులు, 43 పనులను ప్రారంభించి దాదాపు 96 కిలోమీటర్ల నిడివి గల రోడ్లలో మరమ్మత్తులు ఇప్పటికే పూర్తి చేశారు. మిగిలిన పనులు ప్రారంభించే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. రెండో విడతలో 348, 349 నెంబరు జి.ఓ.ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీన 123 పనులను రూ.75.66 కోట్లతో మంజూరు చేసింది. ఈ పనులతో 523.774 కిలోమీటర్ల మార్గంలో రోడ్లకు మరమ్మత్తులు చేపట్టియున్నారు. పిచ్చి మొక్కల నిర్మూలన కొరకు రూ.0.97 కోట్లతో మంజూరు చేశారు. ఈ పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారు కాబడినవి. శాశ్వత ప్రాతిపదికన కొన్ని పనులను కూడా తొందరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గడువును నిర్దేశించిందని ఆ శాఖ ఎస్ ఈ జాన్ మోషే వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తిచేసి గుంతలు లేని రహదారుల కార్యక్రమంలో పనులు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రోడ్లు భవనాల శాఖ అధికారులతో నిరంతరం మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటున్నారు. టెండర్ల ఖరారు,పనులు ప్రారంభించడం,వాటిని పూర్తిచేయడం తదితర దశల్లో ప్రగతిపై అధికారులకు సూచనలు చేస్తూ పరుగులు పెట్టిస్తున్నారు.

# జిల్లాలో ఇంతవరకు 101 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు

- అక్కడికక్కడే 150 అర్జీల పరిష్కారం : జెసి ధాత్రిరెడ్డి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీభూమి.మీహక్కు'పేరుతో శుక్రవారం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుల నిర్వహణపై జేసీవివరాలు తెలియ జేసారు. జిల్లాలో 28 మండలాల్లో మొత్తం 665 రెవిన్యూ గ్రామాలుండగా ఇంత వరకు 101 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింద న్నారు. శుక్రవారం నిర్వహించిన 36 రెవిన్యూ సదస్సుల్లో 1852 మంది పాల్గొని ఆయా సమస్యలపై 305 అర్జీలను అందజేశారని, వాటిలో 34 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంతవరకు నిర్వహించిన 101 గ్రామ రెవిన్యూ సదస్సులకు 5360 మంది హాజరై 1159 అర్జీలుఇవ్వగా వాటిలో అక్కడికక్కడే 150 అర్జీలు పరిష్కరించ బడ్డాయన్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సు లలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.

# హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలి

## - ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పిలుపు



**ఉంగుటూరు,మేజర్ న్యూస్:** హిందూ దేవాలయ వ్యవస్థ ప్రక్షాళనే ప్రధాన లక్ష్యంగా జనవరి 5న గన్నవరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజును విశ్వహిందూ పరిషత్ నాయకులు కలసి ఆహ్వానించారు. శుక్రవారం ఉదయం ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ధర్మరాజును విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కస్తూరి సూర్యప్రకాష్,హైందవ శంఖారావం జిల్లా కో కన్వీనర్ మేడిశెట్టి పాములు,జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్, శరణాల మారుతీ రాణి, శోభారాణి తదితర ప్రముఖులు కలిసి హైందవ శంఖారావం సభ ప్రధాన ఉద్దేశాలను వివరించారు. హైందవ శంఖారావం కరపత్రాలను అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ జనవరి 5న గన్నవరంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభలో ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఉంగుటూరు నుండి పెద్ద సంఖ్యలో హిందువులు హైందవ శంఖారావం సభలో పాల్గొనేందుకు తన వంతు కృషి చేస్తానని విశ్వహిందూ పరిషత్ నాయకులకు హామీ ఇచ్చారు. అనంతరం భీమడోలు టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులును విహెచ్ పి నాయకులు కలిసి హైందవ శంఖారావం సభకు ఆహ్వానం అందించారు.

## మరికొంత కాలం నిత్యావసరాల కౌంటర్లు : జెసి



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో బియ్యం, కందిపప్పు,వంటనూనె ప్రత్యేక కౌంటర్లను మరికొంత కాలం కొనసాగించాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని వర్తక సంఘాలు, కిరాణా వ్యాపారస్తులతో బియ్యం, కందిపప్పు, వంటనూనె, మినపప్పు, ఉల్లిపాయలు, బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలపై సమీక్షాసమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టమాట, ఉల్లిపాయలు ధరలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. నూనె ధర కూడా కొంతవరకు తగ్గిందని నిర్ధారించారు. ప్రస్తుతం ఉన్న బియ్యం, కందిపప్పు మరియు వంటనూనె ప్రత్యేక కౌంటర్లను కొంతకాలం కొనసాగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. తణుకు పట్టణంలో ప్రత్యేక కౌంటర్ నందు మినపప్పు కూడా హోల్‌సేల్ ధరలకు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎస్ఓ ఎం సరోజ, ఏఎస్ఓ ఎం రవిశంకర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కే సునీల్‌కుమార్,సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి పి.కళ్యాణ్,కిరాణా వర్తక సంఘాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి సన్నిధిలో ఎంపీపీ దంపతులు




**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:** ముదినేపల్లిమండలం సింగరాయ పాలెం-చేవూరు పాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం షష్టి ఉత్సవాల్లో భాగంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి పుట్టలో సత్య నారాయణ దంపతులు పాలుపోశారు. ఆలయంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకు న్నారు. అనంతరం శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు చేతులమీదుగా స్వామివారి చిత్రపటాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభినయ నృత్యభారతి ఆధ్వర్యంలో జాతీయ యువజన నృత్యోత్సవాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అభినయ నృత్య భారతి 29వ వార్షికోత్సవ వేడుకలు అశోక్ నగర్‌లోని శలా కోటి వీరయ్య నృత్య కళావేదికలో శుక్రవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. అభినవ నృత్య భారతి ఆధ్వర్యంలో 29వ జాతీయ యువజన నృత్యోత్సవాలను ప్రముఖ నాట్యా చార్యులు కెవి సత్యనారాయణ ప్రారంభించారు. నృత్య పోటీలలో భాగంగా వివిధ విభాగాల్లో చిన్నారులు నృత్యాలను ప్రదర్శిం చారు. చిన్నారుల్లో నాలుగేళ్ళ దండే చంద్రిక చేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది. చిన్న వయస్సులోనే ఎంతో అద్భుతంగా నృత్యం చేసిన చిన్నారిని పలువురు అభినందించారు. అనంతరం యువజన నృత్యోత్స వాలు జరిగాయి. ఈ నృత్యోత్సవాలు శుక్రవారం నుండి ఆదివారం వరకు జరుగుతాయని నృత్యభారతి కార్యదర్శి దువ్వి హేమసుందర్ చెప్పారు. శివగోపాల్ లునాని, బ్రిజ్ గోపాల్ లునాని స్మారక నృత్యోత్సవాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులకు నృత్యభారతి 2024 అవార్డులను ప్రదానం చేస్తామని చెప్పారు.

# దాసాంజనేయుని శ్రీహనుమద్ర్వత సప్తరాత్ర మహెూత్సవాలు ప్రారంభం






**– స్వామివారి గ్రామోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ లోని శ్రీదాసాంజనేయ స్వామివారి 44వ శ్రీహనుమద్ర్వత సప్తరాత్ర మహెూత్సవాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమైయ్యాయి. ఉదయం స్వామివారి గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజి బాబు మాట్లాడుతూ పూజలు, వ్రతాలు హిందూ సంప్రదాయంలో ఒక భాగమని, మృగశిరా నక్షత్రం హనుమంతునికి ఇష్టమైనదని, మార్గశిర మాసంలో హనుమంతుని ఆరాధనకు విశిష్టమైనదని, హనుమంతుని యథాశక్తి పూజిస్తే భక్త సులభుడైన హనుమంతుని అనుగ్రహం సులభంగా పొందవచ్చునని అన్నారు. ఆలయ ఈవో గొట్టుముక్కల నాగ సీతారామరాజు, ఆలయ అర్చకులు ఘంటసాల పవన్ కుమార్ మాట్లాడుతూ 7 రోజులపాటు స్వామివారికి 1,116 కొబ్బరికా యలతో ఏకాదశ రుద్రాభిషేకాలు,1500అరటిపళ్ళు, లక్ష తమలపాకులు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేస్తామని, 21వ తేదీన ఉదయం 11 గంటలకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఈవో తోట శ్రీనివాస్, ఈమని రామచంద్ర ఘనాపాటి, నీలి సోమేశ్వర నరసింహారావు, అల్లూరి శ్రీధర్ రాజు, వేగేశ్న రామకృష్ణంరాజు, సురగని రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు : జెసి

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు రూరల్ రెవిన్యూ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రెవెన్యూ రికార్డుల్లో వివిధ రకాల అంశాలకు సంబంధించిన 19 దరఖాస్తులను ఫిర్యాదుదారుల నుండి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదుదారులు ఇచ్చిన పిటిషన్లను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలనచేసి నిర్దేశించిన గడువులోగా నిబంధనలు ప్రకారం పరిష్కరించాలని తహసిల్దార్, మండల సర్వేను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి జిల్లా వ్యాప్తంగా 320 రెవెన్యు గ్రామ పంచాయతీల పరిధిలో డిసెంబర్ 13 నుంచి జనవరి 8 వ తేదీ వరకు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ప్రతి అర్జిని 33 రోజుల్లోగా పరిష్కారం లభిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సదస్సులో పరిష్కారం కోసం వచ్చే అర్జీ దారులు అధికారులకి తగిన పత్రాలు అందచేయ్యాల్సి ఉంటుందన్నారు. భూ సంబంధ సమస్యల పరిష్కార విధానంలో రెవిన్యూ సదస్సులు చక్కటి వేదిక అని పేర్కొన్నారు. శు క్రవారం మండల పరిధిలో ఒక రెవిన్యూ సదస్సు నిర్వహించినట్లు అందులో 19 మంది అర్జీ అందచేశారన్నారు. అనంతరం పాలకొల్లు



రూరల్ గ్రామ పంచాయితీలో పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చిన లేఅవుట్ స్థలమును పరిశీలించారు. లేఔట్ స్థలమునకు వెళ్ళటానికి స్థానిక రైతులతో మాట్లాడి దారి మార్గము ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ దుర్గా కిషోర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ దుర్గా కిషోర్, మండల సర్వే శైలజ, గ్రామ పెద్దలు దొడ్డ శ్రీనివాస్, పాముల రజిని, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో సెటిల్ మెంట్లు చేస్తే రౌడీషీట్ ఓపెన్ చేపిస్తా

## – ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీలో మూడవ పార్టీ పేరు చెప్పి భూములకు కానీ మరే ఇతర వ్యవహారాలకు నోటీసులు పంపిస్తే రౌడీషీట్లు ఓపెన్ చేపిస్తా అంటూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బహిరంగ సభలో హెచ్చరించారు. జగన్నాధపురం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ యజమానికి రైతుకి సంబంధం లేకుండా మరో వ్యక్తి మధ్యలోకి వచ్చి సెటిల్మెంట్లు చేసుకోవడానికిఅధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. గిరిజనులు అయితే ఆ గిరిజనుల హక్కులు కాపాడండి అంతేకానీ సొమ్ము చేసుకుంటాను అంటే సహించను అని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, ఎస్‌డిసి,పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులను ఇప్పటికే ఇటువంటి విషయాలపై ఆదేశించినట్లు వెల్లడించారు.

మండలంలో వందలాది ఎకరాలకు నోటీసులు ఇచ్చి అక్రమంగా డబ్బు సంపాదించిన వారిపై త్వరలో వేటు విధిస్తాం అని హెచ్చరించారు. ఇకనుండి గిరిజనులు గాని గిరిజనేతరులు గాని నోటీసులు పేరుట ఇబ్బందులు పెట్టి డబ్బులు డిమాండ్ చేసే వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయమని ఆదేశించానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడించారు. భూ సమస్యలు ఉన్న ఇతర మరి ఏ సమస్య ఉన్న సంబంధిత వ్యక్తులు అధికారుల వద్దకు వస్తే పరిష్కరించి న్యాయం చేస్తారని అన్నారు. సమస్య ఉన్న వ్యక్తిని అధికారి వద్దకు రాకుండా మరో వ్యక్తి అడ్డుకొని తాను న్యాయం చేస్తాను అంటూ మధ్యలో కొచ్చి గొడవలు సృష్టిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అందుకే తన నియోజకవర్గంలో ఇటువంటి వాటిని నిలుపుదల చేయాలనే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సమస్య ఉన్న వ్యక్తులు అధికారుల వద్దకు నేరుగా వెళ్లాలని సూచించారు. దళారులను నమ్మొద్దని హితువు పలికారు.

# హైందవ శంఖారావం సభకు ఎమ్మెల్యే చింతమనేనికి ఆహ్వానం



పెదవేగి,మేజర్ న్యూస్: హిందూ దేవాలయ వ్యవస్థ ప్రక్షాళనే ప్రధాన లక్ష్యంగా నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను విశ్వహిందూ పరిషత్ నాయకులు కలసి ఆహ్వానించారు. శు క్రవారం ఉదయం పెదవేగి మండలం దుగ్గిరాలలోని ఎమ్మెల్యే చింతమనేని క్యాంప్ కార్యాలయంలో చింతమనేని ప్రభాకర్ ను విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కస్తూరి సూర్యప్రకాష్,హైందవ శంఖారావం జిల్లా కో కన్వీనర్ మేడిశెట్టి పాములు,జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్ కలిసి హైందవ శంఖారావం సభ ప్రధాన ఉద్దేశాలను వివరించారు. హైందవ శంఖారావం కరపత్రాలను చింతమనేనికి అందించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జనవరి 5న గన్నవరంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభలో తాను తప్పనిసరిగా పాల్గొనడంతో పాటు సభ విజయవంతానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.

# విప్ నాయకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డి.ఎస్.పి డా.శ్రీ వేద



నరసాపురం,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్‌ను డి.ఎస్.పి. డా.శ్రీవేద శుక్రవారం పట్టణ ంలోని శాసన సభ్యుల వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. నియోజకవర్గంలోని శాంతి భద్రతలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసాపురంలో పనిచేసిన వారందరూ ఎంతో ఉన్నత స్థానాలు చేరుకున్నారని,పాలనలో పారదర్శకత చూపించి అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు.

### నూతన ఎఆర్ డిఎస్‌పి చంద్ర శేఖర్ జిల్లా ఎస్‌పితో భేటీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** కాకినాడ జిల్లాలో ఏఆర్ డిఎస్పీగా పనిచేస్తున్న బి చంద్రశేఖర్ ఏలూరు ఏ ఆర్ డిఎస్పీగా పదవి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏ ఆర్ సిబ్బందికి సంక్షేమ కార్యక్రమంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఉద్యోగ నిర్వహణలో సిబ్బందికి తగిన సూచనలు సలహాలు అందించాలని ఉద్యోగ నిర్వహణలో ఏ ఆర్ డిఎస్పికి తగిన సూచనలు సలహాలను తెలియ చేశారు. బి చంద్రశేఖర్ పోలీస్ శాఖలో ఆర్ఎస్ఐగా 1991వ సంవత్సరంలో పదవీ బాధ్యతలు ఏలూరు రేంజ్‌లో స్వీకరిం చినట్లు, 2012 సంవత్సరములో డిఎస్పీగా పదోన్నతి పొంది వివిధ ప్రాంతాలలో పనిచేస్తూ కాకినాడ నుండి ఏలూరు జిల్లాకి బదిలీపై వచ్చినట్లుగా డిఎస్పి తెలిపారు.

# ఎంబిఎ విద్యార్థులకు ఐటి రంగంలో అపార అవకాశాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సర్.సి.ఆర్.రెడ్డి కళాశాల ఎం.బి.ఏ. విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'ఎం.బి.ఏ.విద్యార్థులకు ఐ.టి.రంగంలో కెరియర్ ప్లానింగ్ ,అవకాశాలు' అనేఅంశంపై అతిథి ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా స్విట్జర్లాండ్ దేశంలో ఈ–కామ్ ట్రేడింగ్ లిమిటెడ్ కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్గా పనిచేస్తున్న చల్లా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతీసంవత్సరం భారతదేశంలో 6లక్షల మంది విద్యార్థులు ఎంబిఏ పూర్తిచేసుకుంటున్నారని, ప్రస్తుతం వీరికి ఐటీ రంగంలో బిజినెస్ ఎనలెటిక్స్, ఈ.ఆర్.పి సాఫ్ట్ వేర్ టెస్టింగ్, డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్, బిజినెస్ ఎనలిస్ట్, డెవాప్స్, డేటాబేస్ ఆడ్మినిస్ట్రేటర్ వంటి రంగాలలో అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రతీ కంపెనీలోను అనేక విభాగాలు ఉంటాయని అందుకు అనుగుణంగా ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (ఈ.ఆర్.పి.) కోర్సులు నేర్చుకుంటే ఫైనాన్స్, హెచ్.ఆర్., లాజిస్టిక్స్, సప్లై చైన్, తయారీ రంగం, ఇన్వెంటరీ నిర్వహణ, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రిటైలింగ్, ఈ–కామర్స్ ,రియల్ ఎస్టేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని పేర్కొన్నారు. చల్లా అర్చన మాట్లాడుతూ జీవితంలో ఏమి సాధించాలన్నా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఆశావాహ దృక్పదం, అంకిత భావం .నిరంతర కృషి ముఖ్యమని అన్నారు. ముఖ్య అతిథి చల్లా మురళీ కృష్ణ ను కళాశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో సర్ సి.ఆర్.ఆర్.పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ డా.కె.ఏ.రామరాజు,వైస్ ప్రిన్సిపాల్ కె విశ్వేశ్వరరావు, పి.జి. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.యస్.బాబు యలమర్తి, ఎం.బి.ఏ డైరెక్టర్ డా.రంగు శ్రీనివాసరావు,డాక్టర్ తేర రాజేష్, అధ్యాపకులు జివిఎస్ రవీంద్రబాబు, యం.ఉపేంద్ర,పాలి హేమంత్ సుబ్బారావు, వి శ్రీనివాస రావు,పి అపర్ణ, సిహెచ్ జ్యోతి,ఎన్ సురేష్ కుమార్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.512.32 కోట్ల విలువైన 2,22,876.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** 2024–25 ఖరీఫ్ పంట కాలమునకు సంబంధించి నేటి వరకు 240 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 28,851 మంది రైతుల నుండి రూ. 512.32 కోట్ల విలువైన 2,22,876.600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నికొనుగోలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. రైతులు కోరిన రైస్ మిల్లులకు తరలించుటకుగాను 71,23,817 గోనే సంచులను 2260 వాహనములను వినియోగించడమైనదన్నారు. జిల్లాలో ఇంతవరకు రూ. 512.32 కోట్ల విలువైన ధాన్యాన్ని కోనుగోలు చేయగా అందులో ఇప్పటి వరకు రూ.403.32 కోట్లలను రైతుల యెక్క ఆధార్ అనుసందానిత ఖాతాలలో జమ చేయడమైనదన్నారు. మిగిలిన రూ. 101.69 కోట్ల జమ చేయు ప్రక్రియలో ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనిస మద్దతు ధరకు వారు వండించిన ధాన్యమును విక్రయించుటకు అస్తక్తి గల రైతులు వారి సమీపములోని రైతు సేవా కేంద్రమును సంప్రదించినచో ధాన్యము కోనుగోలు కేంద్రంలోని సిబ్బంది,నిభంధనల ప్రకారం కనీస మద్దతు ధరకు ధాన్యమును కొనుగోలు చేసి రైసు మిల్లు తరించి రైతు యొక్క అధార్ అనుసంధానిత బాంకు ఖాతాలో ధాన్యం సోమ్ము జమచేయుబడునన్నారు. ధాన్యం కొనుగోలు విషయములో జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812–230448, 7702003584, మరియు టోల్ ఫ్రీ 18004256453) ద్వారా మానిటరింగ్ చేస్తున్నామన్నారు.

# కామినేని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**కైకలూరు,మేజర్ న్యూస్ :** దేశానికి జాతీయ క్రీడ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన క్రీడలు అభివృద్ధి చెందింది. మానసిక ఉల్లాసం కొరకు తరతరాల నుండి ఆటలు ఒక అద్భుతమైన సాధన అని చెప్పుకోవచ్చు ఈ నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గం లో డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నందు జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) ఈ నెల 19వ తేదీ గురువారం వరకు జరుగునని వారి పుట్టినరోజు సందర్భంగా డిగ్రీ కాలేజీ నందు కామినేని సిరీస్ 1 సూపర్ 8 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు రాష్ట్ర యువత కార్యదర్శి పులా రామచంద్ర రావు (పూల రాజీ) బ్యాటింగ్ ఆడి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ధనుంజయ, సత్యనారాయణ రాజు, కైకలూరు టౌన్ ఎస్సై వెంకట్, ఘంటసాల చందు ,మున గాల పృథ్వి , పేరిచర్ల ప్రసాద్ రాజు , తదితరులు జనసేన కార్యకర్తలు ఎన్డీఏ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా నిలిచిన అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు





**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై శుక్రవారం జిల్లాలో ఏలూరు,నూజివీడు ,జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీని నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ అభయ మహిళా రక్షక దళ సభ్యులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూళ్లు కాలేజీలు,బస్టాండ్లు తదితర ప్రదేశాలలో మహిళలపై ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా అభయ రక్షక మహిళసిబ్బందిచర్యలుతీసుకున్నారు.మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అభయ రక్షక మహిళ దళ సభ్యులు మహిళలకు గాని ఎవరికి అయినా అత్యవ సరమైనటువంటి పరిస్థితుల్లో వెను వెంటనే పోలీసు వారి సహాయం పొందాలంటే డయల్ 112 ఫోన్ చేయ్యాలన్నారు. పది నిమిషాల వ్యవధిలో బాధితులకు రక్షణ కల్పించే లాగా జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన అభయ రక్షక మహిళా సిబ్బంది బాధితులకు సత్వర రక్షణను కలగ చేస్తారని మహిళా సిబ్బంది ప్రజలకు, విద్యార్థినిలకు భరోసా కల్పించారు. స్కూల్లో వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటున్నటు వంటి బాలికలకు గుడ్టచ్ బ్యాడ్టచ్లను గురించి విద్యార్థినులకు అభయ టీం సభ్యులు తెలియచేస్తూ మీ చుట్టుపక్కల ఏదైనా అసాంఘికకార్యకలాపాలుజరుగుతున్నాయని అనుమానం కలిగిన వెంటనే డయల్ 112కు గాని,జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన వాట్సాప్ నెంబర్ 9550351100 సమాచారాన్ని అందించాలని తెలిపారు.

# ఐఎల్టిసి ఏర్పాటుతో లేసు అల్లిక మహిళలు ఆర్థిక అభివృద్ధి : కలవకొలను




నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ (ఈపిసిహెచ్) – అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ వారు నిర్వహించిన క్రోచెట్ లేస్ క్రాఫ్ట్ పై డిజైన్ ప్రోగ్రాం, డెవలప్ మెంట్ వర్క్షాప్ 25 రోజుల శిక్షణను ముగింపుజరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్ పంపిణీ చేశారు. ముఖ్య అతిదిగా హస్తకళాల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ (ఈపిసిహెచ్) ఇండియా– దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు కలవకొలను నాగ తులసిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోచెట్ లేస్ బొమ్మలపై శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న మహిళలు వ్యాపార అభివృ ద్ధికి అడుగులు వేయాలని కోరారు. ఈ ప్రోగ్రాంలో పాల్గొనవారికి మార్కెట్లో వస్తున్న కొత్త కొత్త డిజైన్లు పట్ల మహిళలు ఆశక్తి కనబరిచారని, మహిళలు స్వయంకృషితో అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. ఐఎల్ టిసి ఏరాటుతో లేస్ అల్లికల మహిళల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు వచ్చాయన్నారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ హ్యాండీక్రాఫ్ట్స్ ప్రమోషన్ ఆఫీసర్ రవీంద్ర గౌతమ్, ఎంపానెల్డ్ డిజైనర్ సుగుణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా చంద్రన్న



**కైకలూరు,మేజర్న్యూస్:** వింజరంలో ప్రజా ప్రభుత్వ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'రైతన్న అండగా చంద్రన్న 'కార్యక్రమంలో నియోజకవర్గంలో 4843 మంది రైతుల నుంచి 27,740.1 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించి 54 కోట్ల 12 లక్షలు రూపాయలు రైతుల ఖాతాలో నేరుగా జమ చేశారు. రికార్డు స్థాయి సేకరణ,చెల్లింపులు సందర్భంగా రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్ళెం సత్యనారాయణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 17న ఏలూరులో జాబ్ మేళా

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ డి. యల్.టి.సి /ఐ.టి.ఐ కళాశాల, ఏలూరు ( స్కిల్ హబ్), ఏలూరు నందు ఈ నెల 17వ తేదీ మంగళవారం జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు స్థానిక డి.యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి తెలిపారు.

ఈ జాబ్ ఫెయిర్ నందు ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, కోల్గేట్ పామ్ఓలివ్, సుజుకి, ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధులు పాల్గొంటరని అలాగే సుమారు 100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ 10వ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18–35 సంవత్సరాలు వయసు గల వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 9493482414, 8919608183 ను (9988853335 – టోల్ ఫ్రీ) ఈ మినీ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా, సర్టిఫికెట్స్ నకలతో హాజరు కావాలన్నారు.

# సుస్థిర లక్ష్యాలతో గ్రామ అభివృద్ధి

## - ఎంపీడీవో ఎన్ఎన్ ఉమామహేశ్వరరావు



పాలకొల్లు, మేజర్‌న్యూస్: ఎంపీడీవో కార్యాలయం నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది,ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎన్ఎన్ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించి గ్రామ సుపరిపాలనకు గ్రామ అభివృద్ధికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు బాగా దోహదపడతాయని అన్నారు ,

ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు.పంచాయతీ కార్యదర్శులు అన్ని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు వీరికి తొమ్మిదిథీమ్స్ తోను. 17గోల్స్ తోను కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈవో పిఆర్‌డిటి మూర్తి బాబు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆరుగురు ఎమ్ఓటి లు ఒక్కొక్క థీమ్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. మొదటి బ్యాచ్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షణకు ఏపి ఎస్ఐఆర్ డి.డిప్యూటీ డైరెక్టర్ జి.రమణ పాల్గొని ఈ కార్యక్రమంలో ఎంతవరకు శిక్షణ పొందారని తెలుసుకుని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ సురేస్. ఏపిఎం ఆచారి. ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.మల్లేశ్వరి. మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్న పాలకులు

## – రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) మహాసభల సావనీర్ ఆవిష్కరణ



ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరులోని అల్లూరు సత్యనారాయణ భవనం (సిఐటియు) నందు జరిగిన రైతు కూలీ సంఘం మహాసభల సావనీరు ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించిన రైతుకూలీ సంఘం రాష్ట్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ మహాసభలు జూన్ 15,16,17 తేదీలలో ఏలూరు నగరంలో జరిగాయి. ఈ సభలో కొల్లేరు ప్రజల వేదిక కన్వీనర్ చింతపల్లి వెంకటనారాయణ సావనీరు ఆవిష్కరించి సావనీరు చదువుతుంటే నేను మహాసభల్లోనే ఉన్నట్టుగా అనిపించే విధంగా సావనీరు తీసుకొచ్చారని, సావనీర్ ప్రచురించిన రైతు కూలీసంఘం (ఆంప్ర) రాష్ట్ర కార్యవర్గాన్ని అభినందిస్తున్నామన్నారు. రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఝాన్సీ ప్రధాన వక్తగా మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా పాలకులు సరైన వ్యవసాయ విధానాన్ని రూపొందించడం లేదని, మన దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాదుల పాదాక్రాంతం చేస్తున్నారని దీని ఫలితంగానే రైతాంగ ఆత్మహత్యలు, సంక్షోభం తీవ్రమవుతుందని అన్నారు. ఢిల్లీలో రైతాంగం పెద్ద ఎత్తున పోరాడితే మూడు చట్టాలను రద్దు చేశారు కానీ వాటిని అనేక దొంగ మార్గాల్లో అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది పి.పి శాస్త్రి, మానవతా స్వచ్ఛంద సంస్థ నాయకులు ఆలపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బండి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమేష్ కుమార్, మాజీ తహసీల్దార్ గుబ్బల నాగేశ్వరరావు రైతు కూలీ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం ఎస్ నాగరాజు తదితరులు ఈ సావనీర్‌లో చాలా మంచి విషయాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు చదవాలని అన్నారు.

# కంపోస్ట్ యార్డ్‌ను పరిశీలించిన అధికారులు



నర్సాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలోని గోదావరి నది గట్టున మున్సిపాలిటీ నిర్వహిస్తున్న కంపోస్ట్ యార్డును చెన్నై సెంట్రల్ పొల్యూషన్ బోర్డ్ అధికారులు శుక్రవారం పరిశీలించారు.

పట్టణానికి చెందిన ఓ సూరి దేవేంద్ర పనికర్ కంపోస్ట్ యార్డ్ నిర్వహణ వల్ల గోదావరి జలా లు కలుషితమవటమే కాకుండా, పట్టణ ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని ఢిల్లీలోని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. అక్కడ న్యాయమూర్తులు ఈ ప్రాంతాన్ని సందర్శించి నివేదిక సమర్పించాలని చెన్నై సెంట్రల్ పొల్యూషన్ బోర్డ్ అధికారులను ఆదేశించారు. న్యాయమూర్తులు ఆదేశాల మేరకు సంస్థ డైరెక్టర్ వరలక్ష్మి నేతృత్వంలోని బృందం ప్రాంతాన్ని సందర్శించింది. సమీపంలో ఉన్న ఆదిత్య స్కూల్ ను, ఆక్వా చెరువులను పరిశీలించారు. ఆర్డీవో దాసి రాజు ఈ బృందానికి పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, ఆర్ ఐ లు నానాజీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్స్ ప్రాంగణ ఎంపికలో 58 మందికి ఉద్యోగాలు



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక బిఆర్ఆర్ అండ్ జికెఆర్ చాంబర్స్ డిగ్రీ ,పీజీ కళాశాలలో గురువారం శుక్రవారం రోజులలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగినది.ఈ ప్రాంగణ ఎంపికలలో 30 మంది ఇతర కళాశాల అభ్యర్థులు ,28 మంది ఛాంబర్స్ కళాశాల అభ్యర్థులుకు ఉద్యోగాలు లభించినాయని కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలకు యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ సొల్యూషన్స్ కంపెనీల ఎచ్ ఆర్ లు పవన్ కుమార్, కార్పొరేట్ రిలేషన్స్, మాధవన్ క్లయింట్ హీరింగ్, సాయి ప్రసన్న ఫ్రీలాన్స్ క్లయింట్ ఎచ్ ఆర్‌లు క్యాంపస్ ఇంటర్వ్యూస్ నిర్వహించారు.

ఈ ప్రాంగణ ఎంపికలకు జిల్లా నలు మూలల నుండి 180 మంది అభ్యర్థులు హాజరైనారు వీరికి మొదటిగా రాత పరీక్ష,మౌఖిక పరీక్ష నిర్వహించడం జరిగినది. తదుపరి హెచ్ ఆర్ ఇంటర్వ్యూకు 30 మంది ఇతర కళాశాల విద్యార్థులు, 28 మంది చాంబర్స్ కళాశాల విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వ రరావు అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులలో సృజనాత్మకత కమ్యూనికేషన్స్ స్కిల్స్ సాంకేతిక నైపుణ్యత పాఠ్యాంశాలపై పూర్తిపట్టు అభ్యర్థులకు సాధించినటువంటి అభ్యర్థులకు ఉద్యోగాలు సాధించడం నల్లేరు మీద నడకలాగా ఉంటుందని అన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్లు డాక్టర్ ఏబిఎస్ మూర్తి ,ఎన్. సీతారామారావు ,ప్లేస్మెంట్ ఇంచార్జ్ యు.జానకిరామయ్య, టి. మీనా ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్



నరసాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని 18.వ వార్డు 9వ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. 9వ సచివాలయం తనిఖీలో భాగంగా సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్,మూమెంట్ రిజిస్టర్,అన్ని పథకాల అర్హులు అనర్హులు మొదలైనవి పరిశీలించారు. ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

# నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

ఏలూరు,మేజర్ న్యూస్ : ఈనెల 14వ తేదీ శనివారం ఏలూరు 1 వ పట్టణంలో గల కోటదిబ్బ సబ్ స్టేషన్‌లో లైన్‌ల మరమత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం. అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయములో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల వెన్నవల్లి వారి పేట, లంబాడి పేట, అగ్రహారం, పెరుగు చెట్టు ఏరియా, జంట కళ్యాణమండపం ఏరియా పరిసర ప్రాంతా లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా అంబేద్కర్ కోరారు.

# 15న శృంగవృక్షంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యాక్రమాలు

పాలకోడేరు మేజర్ న్యూస్, అమరజీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 15 వ తేది ఆదివారం శృంగవృక్షం శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు గ్రంధి రాజా తెలిపారు .స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో ఉదయం 9 గంటలకు శరీర అవయవదానం పై అవగాహనా సదస్సు జరుగుతుందని ,ముఖ్య అతిథిగా డాక్టర్ డి.వి. చలపతిరావు, పాల్గొంటారని, స్పెక్ట్ ఫైర్ పర్సన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి ప్రధాన ప్రసంగం చేస్తారని రాజా తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ పై వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని, కావున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాజా కోరారు.

# మీడియాపై దాడికి ప్రెస్ క్లబ్ నిరసన



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు కడప జిల్లాలో సాక్షి మీడియాపై టిడిపి దాడికి నిరసనగా తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం శుక్రవారం అందజేశారు, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ ఇటీవల దాడులు విపరీతంగా పెరిగాయని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ హెచ్చరించారు, ప్రభుత్వం పాత్రికేయుల కు రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎంఎన్ వి సాంబశివరావు, కోశాధికారి రాంబాబు, సీనియర్ పాత్రికేయులు గోపరాజు సత్యనారాయణ, మద్ద లాజరస్, సాన బోయిన రామకృష్ణ, అడ్డాల నరేష్, బుద్దిగ గోపి , కాపిశెట్టి గోపాలరావు, రేలంగి సుధాకర్, గోపాల్, ఏడుకొండలు, మండెల అప్పలరాజు, సరగం సత్యనారాయణ, శాంతారావు, గుడాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు,

# హైందవ శంఖారావం సభను విజయవంతం చేయాలి

## – ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపు



**ఏలూరు, మేజర్ న్యూస్:** హిందూ దేవాలయ వ్యవస్థ ప్రక్షాళనే ప్రధాన లక్ష్యంగా జనవరి 5న గన్నవరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు శుక్రవారం ఉదయం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే బడేటి చంటిని కలిసి హైందవ శంఖారావం సభకు ఆహ్వానించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కస్తూరి సూర్యప్రకాష్,హైందవ శంఖారావం జిల్లాకో కన్వీనర్ మేడిశెట్టి పాములు, జిల్లా నిధి సేకరణ ప్రముఖ్ కట్నేని కృష్ణ ప్రసాద్‌ల హైందవ శంఖారావం కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు హైందవ శంఖారావం సభకు మద్దతు తెలుపుతూ తన మొబైల్‌లో ఎమ్మెల్యే చంటి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ జనవరి 5న గన్నవరంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభలో ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా పాల్గొని సభను విజయవంతం చేయాలని సనాతన ధర్మాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై ఉందని అన్నారు. హైందవ శంఖారావం సభలో ఏలూరు నుండి పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని విశ్వహిందూ పరిషత్ నాయకులకు చంటి హామీ ఇచ్చారు. అనంతరం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మామిళ్ళపల్లి జయ ప్రకాష్, ఏలూరు కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ను కూడా విశ్వహిందూ పరిషత్ నాయకులు కలిసి హైందవ శంఖారావం సభకు ఆహ్వానించారు.

# వైసిపి ప్రభుత్వంలో సంచార జాతులకు ఏం చేశారు ?

## – టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పెండ్ర శ్రీనివాస్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** గత వైసిపి పాలనలో రాష్ట్రంలో ఉన్న సంచార జాతుల అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తీసుకువచ్చారో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేసినపెండ్ర వీరన్న ఆ వర్గాలకు సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పెండ్ర శ్రీనివాస్ ప్రశ్నించారు. వీరన్న కూటమి ప్రభుత్వం సంచార జాతులను గాలికి వదిలేసిందని విమర్శించడంలో నిజం లేదన్నారు. శుక్రవారం నరసాపురంలో శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 56 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసిన మాట నిజమేనని,కానీ ఆ కార్పొరేషన్ల ద్వారా ఆ వర్గాల ప్రజలకు ఏమి చేశారు అని ప్రశ్నించారు. ముఖ్యంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవిలో కొనసాగిన పెండ్ర వీరన్న సంచార జాతులకు ఏమి మేలు చేశారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే ముందు పదవీకాలంలో సంచార జాతుల ప్రజలకు ఒక్క రుణం కూడా ఇప్పించలేదని,కనీసం కుల ధ్రువీకరణ పత్రాలు కూడా ఇప్పించలేదని విమర్శించారు. పదవిని అడ్డం పెట్టుకుని సంచార జాతుల ప్రతి నిధినని రాష్ట్రమంతా తిరగటమే గాని ఆ వర్గాలకు చేసిందేమీ లేద న్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌ల చైర్మన్లు, డైరె క్టర్లకు వైసిపి ప్రభుత్వం జీతాలు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. 56 కార్పొరేషన్లలో ఎంతమందికి ఎన్ని కోట్లు రుణం ఇచ్చారో, చైర్మన్ లు, డైరెక్టర్ల జీతాలకు ఎన్ని కోట్లు ఖర్చు చేశారో వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో అవసరమైన మేరకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తుం దని, వాటి ద్వారా ఆవర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని శ్రీనివాస్ అన్నారు.

# ప్రవేటురంగ సంస్థలు - పభుత్వం కలిసి పని చేస్తే దేశాభివృద్ధి

## – ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం







**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో నెలకొల్పిన చారోన్ పోక్ఫాండ్ సీడ్స్ ప్రవేట్ సంస్థ వారు సిఎస్ఆర్ కింద రోడ్డు అభివృద్ధి విస్తరణ పనులు చేయడం అభినందనీయమని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో ఉన్న చారోన్ పోక్ఫాండ్ సీడ్స్ ప్రవేట్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ఆర్థిక సాయంతో సుమారు రూ.90 లక్షలతో మీర్జాపురం నుండి బెల్లన పల్లి వరకు పునర్నిర్మాణం,రోడ్డు విస్తరణకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రవేట్ సంస్థ వారు ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే దేశం,రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. సుమారు రూ.90 లక్షల వెచ్చించి సిసి రోడ్డును ఒక ప్రవేట్ సంస్థ నిర్మించడం ఎంతో శుభ పరిణామం, ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు.రోడ్డు నిర్మించిన సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రవేట్ సీడ్ సంస్థ ద్వారా ఇటు గ్రామాభివృద్ధి మండల అభివృద్ధి ప్రాంతీయాభివృద్ధితో పాటు పెద్ద మొత్తంలో ఉద్యోగ కల్పన జరుగుతుందని మంత్రి అన్నారు తద్వారా నియోజకవర్గం అభివృద్ధి చెంది ఆర్థిక పురోగతి సాధిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ 6 పథకాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేదలకు అన్ని విధాలుగా అండ దండగా ఉన్నామన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్ధులు,దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు , మండల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'దేశం' నేత నాయుడు నర్సాపురం రాక




**నర్సాపురం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు శనివారం నరసాపురం రానున్నారు. అమెరికా నుండి శంషాబాద్ ఎయిర్ ఫోర్ట్‌లో సోమవారం తెల్లవారుజామున దిగి ఉదయం 10 గంటలకు నర్సాపురం లోని ఆయన నివాసానికి చేరుకుంటారు. ఈనెల 22న నాయుడు మేనకోడలు సాయి పావని లక్ష్మి రశ్మిత వివాహం జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్యులను ఆహ్వానిం చనున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో నాయుడు పాల్గొంటారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తండ్రి మరణించిన విషయం తెలిసిందే కేంద్రమంత్రి ని నాయుడు పరామర్శిస్తారు. అక్టోబర్‌లో ఉద్యోగం రీత్యా అమెరికా వెళ్లారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, అభిమానులతో సమావేశం అవుతారు. సుమారు 15 రోజులు పాటు ఈ కార్యక్రమాలన్నిటి లో పాల్గొనేందుకు నర్సాపురంలో నాయుడు ఉంటారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు తెలిపారు.

## నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**పాలకోడేరు మేజర్ న్యూస్,** పాలకోడేరు మండలంలోని మోగల్లు, పాలకోడేరు, శృంగవృక్షం గ్రామాల నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు పాలకోడేరు ఎస్ఐ మంతెన రవివర్మ తెలిపారు. ఆయా గ్రామాల్లోని హైస్కూల్స్‌లో ఈ ఎన్నికలు శనివారం ఉదయం 6 గంటల నుంచి ఓటింగ్ మొదలవుతుందని తెలిపారు. పాలకోడేరు నీటి సంఘానికి 1753 మంది వినియోగదారులు, శృంగవృక్షం నీటి సంఘానికి 4676,మంది మోగ ల్లు నీటి సంఘానికి 3759 మంది వినియోగదారులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు కుంటారని , శాంతియుతంగా జరిగేందుకు పటిష్టమైన బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ ఐ తెలిపారు

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

### – రూ3కోట్ల 45 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**భీమవరం,మేజర్న్యూస్ :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేసామని, గ్రామాల్లో అన్ని అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేసామని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలంలో సుమారు రూ 3 కోట్ల 45 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. రూ 2 కోట్ల 46 లక్షలతో కాళీపట్నం నుంచి భీమవరం వరకు, రూ 40 లక్షలతో మొగల్తూరు – బేతపూడి వయా వెంప, రూ 40 లక్షలతో దిరుసుమర్రు – కోమటితిప్ప నార్త్ వరకు రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంఖుస్థాపన చేశారు. అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వంలో ప్రతి అభివృద్ధి పని కూడా వేగంగా పూర్తి అవుతాయని అన్నారు. గత 5 ఏళ్లలో రోడ్లు అన్ని అధ్వానంగా మారాయని, ప్రతి గ్రామాన్ని సుందరీకరణ చేస్తామని, రోడ్లు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో కలిదిండి రామచంద్రరాజు, కలిదిండి కాశీ విశ్వనాథరాజు, శ్రీనివాసరాజు, కలిదిండి బంగార్రాజు, వేగేశ్న నర్సింహా, దండు విజయరామరాజు, వేగేశ్న రమణరాజు కదలి శ్రీను, ఆంబోతుల శ్రీను కదలి రామకృష్ణ, గూదూరి శ్రీనివాసు గ్రామస్తులు పాల్గొన్నారు.